SRI K. RAJAGOPALA RAO :—" కార్మికులు పంపిన మెమొరాండంలు గమనించినట్లయితే వారు ఈ నాడుకూడా, తొమ్మిది, పది గంటలు పని చేయవలసి వస్తున్నదనే విషయం స్పష్టమవుతుంది. కాబట్టి నిష్పాక్షిక బుద్ధితో ఈ విషయమై విచారణ జరిపి కార్మికులకు న్యాయం కలుగజేయుటకు ప్రభుత్వంవారు పూనుకొంటారా ?"

THE HON. DR. U. KRISHNA RAO :—" Sir, I have given my information; but if the hon. Member will give me in writing that it is not correct, I shall make inquiries."

SRI VAVILALA GOPALAKRISHNAIAH :—" అయ్యా, మంత్రిగారు ప్రశ్నను సమాధానమిస్తూ, బస్ కార్మికులు పనిచేయు కాలము, బస్ నడుచున్న సమాయాన్ని బట్టి నిర్ణయించవలసి యున్నదని, బస్ ట్రిప్పుకు, ట్రిప్పుకు మధ్య ఉండే వ్యవధి లెక్కింపరాదని అన్నారు. బస్ కార్మికుల విషయంలో వెంకట్రామయ్యగారు ఇచ్చిన అవార్డువారికి జ్ఞప్తి యందున్నదా ? ఉన్నట్లయితే ఆ అవార్డు ప్రకారం బస్ ఒకప్రక్క ప్రయాణంచేసిన తరువాత, రెండవ వైపుకు తిరిగివచ్చుటకు ముందు, ఉండే వ్యవధికూడా పని కాలంగానే నిర్ణయించవలెననే విషయం గమనించారా ? అని అడుగుతున్నాను."

THE HON. DR. U. KRISHNA RAO :—" I am not aware of what Mr. Gopalakrishnaiah said. But section 65 makes it clear that the calculations should be made only as per the actual driving hours."

Payment of bonus to those from whom paddy was procured in Bapatla taluk.

* 185 Q.—SRI K. VENKAIAH : Will the Hon. the Minister for Finance be pleased to state whether it is a fact that applicants for bonus of Tadiparru, Munipalle, Jupudi, Gayamvaripalem, etc., villages of Bapatla taluk from whom paddy was procured have not been paid though they sent their applications in time; and if so, why?

THE HON. SRI C. SUBRAMANIAM :—" Payments of bonus were made in all the four villages in all cases of applications which were correctly presented. Thus Rs. 5,946 was disbursed in Tadiparru village, Rs. 2,187 in Munipalle village, Rs. 3,464 in Mamillapalli and Gayamvaripalem and Rs. 4,179 in Jupudi village. Only a few applications which were defective either for want of 'E' forms or other particulars are pending in respect of these villages. The sums covered by these applications are Rs. 249 in Tadiparru, Rs. 186 in Munipalle, Rs. 60 in Mamillapalle and Rs. 120 in Jupudi. Supplemental bills for payment of these sums are being prepared."

SRI K. VENKAIAH :—" ఈ ప్రశ్న పంపిన తరువాత అక్కడ డబ్బు ఇచ్చారా ? లేక ముందుగానే ఇచ్చారా ?"

THE HON. SRI C. SUBRAMANIAM :—" Long before the question was put."

SRI G. ANJANEYULU :—" ఇప్పటికి కూడా బోనస్‌లు ఇవ్వని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మా కృష్ణా జిల్లాలో ఎంతో మందికి బోనస్‌లు అందలేదు. ఈ జాప్యానికి మంత్రిగారు ఏమని జవాబు ఇస్తారు అని అడుగుతున్నాను."

THE HON. SRI C. SUBRAMANIAM :—" I know in many districts there are still payments to be made. That is because orders were passed granting this bonus in March last and retrospective effect was given to it from 1st January 1952. Therefore it requires very careful verification before moneys are disbursed; so that people who are entitled to it may get it properly."

Representations from the Romperu Ryots' Association and others.

* 186 Q.—SRI V. SRI KRISHNA : Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(*a*) whether the Government have received representations from the inhabitants of various villages adjoining the Romperu drain requesting the Government to appoint an official-*cum*-non-official committee to settle the dispute in that area between the political sufferers and the landless poor;

(*b*) whether the Government have received any representations from the Romperu Ryots' Association and the local M.L.As.; and

(*c*) if so, the action taken thereon?

THE HON. SRI M. A. MANICKAVELU NAICKER :—" (*a*) & (*b*) Yes.

" (*c*) A report has been called for from the Collector on the representations and the same is awaited."

SRI V. SRI KRISHNA :—" ఈ ప్రాంతాలలో మంత్రిగారు పర్యటించి చాలా కాలమైంది. అనేక సందర్భాలలో వ్యవసాయ కూలీలకు, భూమిలేని రైతులకు ఇచ్చిన భూములను తీసుకొని రాజకీయబాధితులకు ఇవ్వడం జరుగుతోంది. అనేక చోట్ల 144 వ సెక్షన్ కూడా అమలుచేయబడింది. ఈ సమస్యాపరిష్కారానికి మంత్రిగారు ఏ చర్యలు తీసుకొన దలచారో సమాధానం చెబుతారా ?"

THE HON. SRI M. A. MANICKAVELU NAICKER :—" That is exactly the reason why Government are taking steps to arrange and see that there is no confused state of affairs there."

SRI T. VISWANATHAM :—" Is it not a fact that in some of those places order under section 144 has been promulgated? "

THE HON. SRI M. A. MANICKAVELU NAICKER :—" I am not aware that it exists now. I knew some time back there was a ban under section 144. I do not know whether it is in existence now."

SRI C. PULLA REDDI :—" సాగుచేసుకొనే కూలీలకు భూములను ఇవ్వడానికి రాజకీయబాధితుల సమస్య అడ్డువచ్చుటకు కారణమేముంటుంది?"